# FACULTY DEVELOPMENT PROGRAMME

on

# “Inclusive Teaching Practices for Diverse Classrooms”

29th May, 2024

In a bid to foster inclusivity and diversity within educational settings, IQAC and Research & Development Cell organized a Faculty Development programme on "Inclusive Teaching Practices for Diverse Classrooms." The event featured Dr. M. Babu Reddy, Assistant Professor, Krishna University a renowned educator and advocate for inclusive education, as the resource person.

Dr. Reddy, in his illuminating address, emphasized the importance of adopting inclusive teaching methodologies to cater to the diverse needs of students from various backgrounds. He underscored the significance of creating an environment where every student feels valued, respected, and empowered to learn.

The session delved into practical strategies and approaches that educators can implement to promote inclusivity in their classrooms. Dr. Reddy emphasized the need for teachers to recognize and accommodate different learning styles, abilities, and cultural perspectives. He highlighted the role of technology in facilitating inclusive education and suggested various tools and resources that can be utilized to support students with diverse needs.

The event also provided a platform for educators to share their experiences and best practices in fostering inclusivity within their classrooms. Participants engaged in interactive discussions and workshops aimed at exploring innovative teaching methods and interventions.

The seminar concluded with a renewed commitment from participants to integrate inclusive teaching practices into their classrooms and educational institutions. Attendees expressed their gratitude to Dr. M. Babu Reddy for his insightful guidance and inspiration.

# Invitation




PHOTO GALLERY






KAKARAPARTI BHAVANARAYANA COLLEGE
Faculty Development Programme on
"Inclusive Teaching Practices for Diverse Class Rooms"
On 29th May, 2024 @ Vivekananda Seminar Hall
Speaker
Dr. M. Babu Reddy
Assistant Professor,
Department of MCA,
Krishna University.
Organized by
IQAC and Research & Development Cell

ఈనాడు
epaper.eenadu.net

# బోధనా పద్ధతులను మెరుగు పరచండి

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు తమ బోధనా పద్ధతులకు మెరుగులు దిద్దుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ ఆచార్యుడు ఎం.బాబురెడ్డి అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాల ఐక్యూఏసీ విభాగం ఆధ్వర్యంలో తరగతి గదుల్లో సమగ్ర బోధనా పద్ధతులు అనే అంశంపై సదస్సు బుధవారం నిర్వహించారు. ఆయా రంగాల్లో వస్తున్న మార్పులు, అభివృద్ధి, అధ్యయనం వంటి అనేక అంశాలను విద్యార్థులకు తెలియజేసే దిశగా బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకు రావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణ, అధ్యాపకులు షమీమ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం.బాబురెడ్డి, వేదికపై నారాయణరావు తదితరులు

(c) eenadu

Date : 30/05/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR )
PageNo : 05

ఆంధ్రప్రభ

# బోధనా పద్ధతుల్లో మెరుగులు దిద్దుకోవాలి

## డా॥ఎం. బాబూరెడ్డి

విజయవాడ, మే 29(ప్రభ న్యూస్) : అధ్యాపకులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ బోధనా పద్ధతులలో మెరుగులు దిద్దుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఎం బాబూరెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూఏసీ విభాగం ఆధ్వర్యంలో 'తరగతి గదిలో సమగ్ర బోధనా పద్ధతులు' అంశంపై సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హజరైన డాక్టర్ ఎం బాబూరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా అన్ని రంగాల్లోనూ విప్లవాత్మకమైన మార్పులు, అభివృద్ధి చోటు చేసుకుంటుందన్నారు. ఆ క్రమంలో విద్యారంగంలోనూ మార్పులు అనివార్యమైన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో చక్కగా రాణించే దిశగా వారిని తీర్చిదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రధానంగా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల్లో ఉన్న అంశాలతో బోధన చేసినట్లయితే సమగ్రంగా ఉండదన్నారు. ఆయా రంగాల్లో వస్తున్న మార్పులు, అభివృద్ధి, అధ్యయనం వంటి అనేక అంశాలను విద్యార్థులకు తెలియజేసే దిశగా బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఆ దిశగా అధ్యాపకులు తమనుతాము తీర్చిదిద్దుకోవాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో అనేక మార్పులను అధ్యాపకులు ఆహ్వానించాలన్నారు. మౌలికమైన అంశాలతో పాటుగా సమకాలీన పద్ధతులను జోడించుకొని అధ్యాపకులు తమ బోధనను కొనసాగించాలన్నారు. తద్వారా విద్యార్థులకు అత్యంత మేలు కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ రామకృష్ణ అధ్యాపకులు షమీమ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాబూరెడ్డి

30/05/2024 | Vijayawada | Page : 9
Source : http://epaper.prabhanews.com/

సాక్షి

# బోధనా పద్ధతుల్లో మార్పులు తప్పనిసరి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):అధ్యాపకులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ బోధనా పద్ధతులను తీర్చి దిద్దుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఎం.బాబూరెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూఏసీ విభాగం ఆధ్వర్యంలో 'తరగతి గదిలో సమగ్ర బోధనా పద్ధతులు' అంశంపై సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన బాబూరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ విప్లవాత్మకమైన మార్పులు, అభివృద్ధి చోటు చేసుకుంటుందని తెలిపారు. ఆ క్రమంలో విద్యారంగంలోనూ మార్పులు అనివార్యమయ్యాయని చెప్పారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో చక్కగా రాణించే దిశగా వారిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆయా రంగాల్లో వస్తున్న మార్పులు, అభివృద్ధి, అధ్యయనం వంటి అనేక అంశాలను విద్యార్థులకు తెలియజేసే దిశగా బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఆ దిశగా అధ్యాపకులు తమను



మాట్లాడుతున్న డాక్టర్ బాబు రెడ్డి

తాము తీర్చిదిద్దుకోవాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో అనేక మార్పులను అధ్యాపకులు ఆహ్వానించాలన్నారు. మౌలికమైన అంశాలతో పాటుగా సమకాలీన పద్ధతులను జోడించుకొని అధ్యాపకులు తమ బోధనను కొనసాగించాలని సూచించారు. తద్వారా విద్యార్థులకు అత్యంత మేలు కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామకృష్ణ, అధ్యాపకులు షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

30/05/2024 | Vijayawada(Vijayawada West) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

# బోధనా పద్ధతులు మెరుగుపర్చుకోవాలి

## ● డాక్టర్ బాబూరెడ్డి

**వన్‌టౌన్:** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు తమ బోధనా పద్ధతుల్లో మెరుగులు దిద్దుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ ఆచార్యుడు డాక్టర్ ఎం.బాబూరెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూ ఏసీ విభాగం ఆధ్వర్యంలో తరగతి గదిలో సమగ్ర బోధనా పద్ధతుల అంశంపై బుధవారం సదస్సును నిర్వహించారు. ప్రధాన వక్తగా హాజరైన డాక్టర్ ఎం.బాబూరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకునే మార్పులు, అభివృద్ధి, అధ్యయన అంశాలను విద్యార్థులకు తెలియజేసేలా బోధనా పద్ధతుల్లో మార్పులు తేవాలని అధ్యాపకులకు తెలిపారు. సభకు అధ్యక్షత వహించి న ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో అనేక మార్పులను అధ్యాపకులు ఆహ్వానించాలన్నారు.ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామకృష్ణ, అధ్యాపకులు షమీమ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

# బోధనా పద్ధతుల్లో మెరుగులు దిద్దుకోవాలి




విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): అధ్యాపకులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ బోధనా పద్ధతులలో మెరుగులు దిద్దుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఎం బాబూరెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూఏసీ విభాగం ఆధ్వర్యంలో 'తరగతి గదిలో సమగ్ర బోధనా పద్ధతులు' అంశంపై సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన డాక్టర్ ఎం బాబూరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా అన్ని రంగాల్లోనూ విప్లవాత్మకమైన మార్పులు, అభివృద్ధి చోటు చేసుకుంటుందన్నారు. ఆ క్రమంలో విద్యారంగంలోనూ మార్పులు అనివార్యమైన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో చక్కగా రాణించే దిశగా వారిని తీర్చిదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రధానంగా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల్లో ఉన్న అంశాలతో బోధన చేసినట్లయితే సమగ్రంగా ఉండదన్నారు. ఆయా రంగాల్లో వస్తున్న మార్పులు, అభివృద్ధి, అధ్యయనం వంటి అనేక అంశాలను విద్యార్థులకు తెలియజేసే దిశగా బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఆ దిశగా అధ్యాపకులు తమనుతాము తీర్చిదిద్దుకోవాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో అనేక మార్పులను అధ్యాపకులు ఆహ్వానించాలన్నారు. మౌలికమైన అంశాలతో పాటుగా సమకాలీన పద్ధతులను జోడించుకొని అధ్యాపకులు తమ బోధనను కొనసాగించాలన్నారు. తద్వారా విద్యార్థులకు అత్యంత మేలు కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ రామకృష్ణ, అధ్యాపకులు షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

Date: 30/05/2024, Edition: 100(Krishna), Page: 3
Source : https://epaper.visalaandhra.com/